www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
ఆదివారం | 04 | జనవరి | 2026 | పేజీలు: 08

# టిఆర్పీతోనే బీసీల రాజ్యాధికారం

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

మహిళల విద్యకు పరితపించిన సావిత్రి పూలే

టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్

టిఆర్పీలో పలువురి చేరిక....



సూర్యాపేట, అక్షిత ప్రతినిధి : క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం పలువురు నీరజ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు టిఆర్పీలో చేరారు.అనంతరం జిల్లా మహిళా కమిటీని ప్రకటించారు.జిల్లా టిఆర్పీ ..మిగతా 2లో

# సావిత్రీ పూలే జీవితం ఆదర్శ ప్రాయం

విద్యా రంగంలో జిల్లాను మరింత మెరుగు పరచి ముందంజలో ఉంచేందుకు సావిత్రీ బాయి పూలే స్ఫూర్తి తో పునరంకితం కావాలి

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా 17 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు పురస్కారాలు ప్రదానం



మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి: సావిత్రిబాయి పూలే భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించిన సావిత్రీ బాయి పూలే జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె చిత్ర పటానికి ..మిగతా 2లో



# ఉత్తమ బోధనతో ఉజ్వల భవిష్యత్తు

సంఘసంస్కర్తగా సావిత్రిబాయి సేవలు చిరస్మరణీయం

13 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలకు ఘన సన్మానం

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి : విద్యార్థులకు విద్యా బోధనతోపాటు సామాజిక రుగ్మతలను తొలగించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతినీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ మహిళ ఉపాధ్యాయుల దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సావిత్రి బాయి జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని, దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా సావిత్రిబాయి అందించిన ..మిగతా 2లో

# మైనర్ల డ్రైవింగ్ ప్రాణాంతకం

జిల్లా ఆర్టీఏ అధికారి ఆనంద్ శ్యాం ప్రసాద్



యాదాద్రి భువనగిరి, అక్షిత బ్యూరో : మైనర్ పిల్లలు వాహనాలు నడపడం వల్ల జరిగే అనర్థాలపై జిల్లా ఆర్టీఏ అధికారి ఆనంద్ శ్యాం ప్రసాద్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం మోత్కూర్ మున్సిపాలిటీలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, మైనర్లకు వాహనాలు ఇవ్వడం అంటే వారి ప్రాణాలను ప్రమాదంలో పడేయడమేనని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఉన్న ప్రేమతో వాహనాలు ఇస్తున్నారని, కానీ ..మిగతా 2లో

# దివ్యాంగులకు ఆసరా

వివాహ ప్రోత్సాహక బహుమతుల దరఖాస్తుల స్వీకరణ

ఖమ్మం జిల్లా సంక్షేమ అధికారి డా.విజేత వేల్పుల



ఖమ్మం/అక్షిత బ్యూరో : దివ్యాంగులకు ప్రభుత్వం ఆసరా కల్పిస్తుంది. ఖమ్మం జిల్లాలోని దివ్యాంగులు వికలాంగులు మరియు దివ్యాంగులు- దివ్యాంగులు వివాహం చేసుకున్న వారికి తెలంగాణ ప్రభుత్వం వివాహ ప్రోత్సాహక బహుమతి కింద 1,00,000 (ఒక లక్ష రూపాయలు)మంజూరు చేయబడుతాయని జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత తెలియ చేసారు. వివాహం చేసుకున్న జంటలు వివాహం చేసుకున్న తేదీ నుండి సంవత్సరం లోపు అను ప్రభుత్వ వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకొని అట్టి దరఖాస్తు ఒరిజినల్ మరియు సంబంధిత జిరాక్స్ పత్రాలు జిల్లా సంక్షేమ అధికారి మహిళా శిశు ..మిగతా 2లో

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## సావిత్రీ పూలే జీవితం ఆదర్శ ప్రాయం



**మొదటి పేజీ తరువాయి...**

పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రీ బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించినట్లు తెలిపారు.సావిత్రీ బాయి పూలే 1831 జనవరి 3 న మహారాష్ట్ర లోని సతారా జిల్లా నయాగావ్ గ్రామంలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించినట్లు తెలిపారు.ఆ కాలంలో ఆడ పిల్లలకు చదువు అనేది దూర స్వప్నం.కేవలం 9 ఏళ్ల వయస్సులోనే జ్యోతిరావు పూలే తో వివాహం జరిగిందని అన్నారు. కానీ ఆ వివాహం సావిత్రి బాయి జీవితాన్ని మలుపు తిప్పిందని అన్నారు జ్యోతి రావు పూలే సంఘ సంస్కర్త,కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన మహాను భావుడు.ఆయన తన భార్య సావిత్రిని చదివించారు.ఇంట్లోనే మొదటి అక్షరాలు నేర్పారు. తర్వాత అమెరికన్ మిషనరీల్లో ఉపాధ్యాయ శిక్షణ తీసుకున్నారు.ఆమె చదువుకునే కోరిక ధైర్యం చూసి జ్యోతిరావు పూలే ప్రోత్సహించారని అన్నారు.

1848 లో భారత దేశంలో మహిళలకు చదువు నిషేధం గా ఉన్న ఆ కాలంలో పూలే దంపతులు పూణే లోని భిడే వాడ లో భారత దేశ తొలి బాలికల పాఠశాలను ప్రారంభించారని అన్నారు. పాఠశాలకు తొలి ఉపాధ్యాయిని , భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయరాలు సావిత్రి బాయి పూలే అని కలెక్టర్ తెలిపారు.కేవలం ఒక పాఠశాల తో ఆగకుండా పూలే దంపతులు మొత్తం 18 పాఠశాలలు స్థాపించారని అన్నారు. బాలికలకు,దళితులకు,వెనుకబడిన వర్గాలకు 1852 లో మహిళా సేవా మండల్ స్థాపించి మహిళల హక్కుల కోసం పోరాడారు. సావిత్రి బాయి పూలే జీవితం మనందరికీ ప్రేరణ అన్నారు ఆనాడు సావిత్రిబాయి విద్యకు నాటిన బీజాల ఫలితంగానే నేడు బాలికలకు,బాలురకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించగలుగుతున్నాము.. అలాగే జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో 52 శాతం మంది మహిళలు,58 శాతం బాలికలు చదువుతున్నారని, ప్రభుత్వ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు

సావిత్రీ బాయి పూలే స్ఫూర్తి తో విద్యా రంగంలో జిల్లాను గత సంవత్సరం కన్నా పలితాలలో మెరుగుపరచి ముందంజలో ఉండేలా పునరంకితం కావాలని ఉపాధ్యాయులను కలెక్టర్ కోరారు.ఉత్తమ మహిళా ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలుపుతూ

వారు మరింత అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను ఇంకా మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి విద్యా శాఖ ద్వారా ఎంపిక చేయబడ్డ వివిధ పాఠశాలలకు చెందిన 17 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు "ఉత్తమ మహిళా ఉపాధ్యాయ" అవార్డులను ప్రదానం చేసి వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, డి.పి.ఆర్.ఓ పి. శ్రీనివాస్, ట్రైనీ డిపిఓ నిఖిల, జిల్లా వైద్య,ఆరోగ్య,శాఖ అధికారి డా .కె.కృష్ణ, జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారిని ఇందిర,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె జనార్ధన్,జిల్లా ఉద్యాన శాఖ అధికారి వేణు. గోపాల్, ఏ.ఏం.ఓ దుంకుడు శ్రీనివాస్,సి.ఎం.ఓ సుధాకర్ రెడ్డి,ఎం.ఈ.ఓ.లు ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఆసరా

**మొదటి పేజీ తరువాయి...**

వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కొత్త కలెక్టరేట్ వారి కార్యాలయం రెండవ అంతస్తు ఎస్ 31 వివి పాలెం ఖమ్మం నందు సమర్పించవలెను.

తదుపరి అట్టి దరఖాస్తులను పరిశీలించి వారి అర్హతను బట్టి సదరు విచారణ అనంతరము నిధులు వచ్చిన వెంటనే నేరుగా బ్యాంక్ అకౌంట్ కి జమ చేయబడును ఇతర వివరములకు జిల్లా సంక్షేమ అధికారి ఖమ్మం కార్యాలయం నందు సంప్రదించగలరు.ఇట్టి అవకాశాన్ని దివ్యాంగులు అందరూ ఉపయోగించుకోవాలని దీనికి సీలింగ్ లేదని అర్హత ఉన్న ఎంతమంది అయినా దరఖాస్తు చేసుకోవచ్చని శ్రీమతి వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలియచేసారు.

# ఉత్తమ బోధనతో ఉజ్వల భవిష్యత్తు

**మొదటి పేజీ తరువాయి...**



సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్య అజ్ఞానాన్ని దూరం చేస్తుందని తెలియజేస్తూ బాలిక విద్యను ప్రోత్సహించారని, మహిళల హక్కుల కోసం తన వంతు కృషి చేశారని తెలిపారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. 19వ శతాబ్దంలో మన దేశంలో మహిళలకు చదువు నేర్పించేందుకు ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని మహాత్మా జ్యోతిరావు పూలే విశేష కృషి చేయగా, ఆయన సహకారంతో సావిత్రిబాయి పూలే 1848లో పూణేలో మహిళలకు మొట్టమొదటి పాఠశాలను ఏర్పాటు చేసి విద్యా బోధన చేశారన్నారు. ఆమె స్ఫూర్తితో మహిళ ఉపాధ్యాయులు పుస్తకాల్లోని పాఠ్యాంశాలనే కాక విద్యార్థులకు సామాజిక అంశాల పట్ల కూడా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో నేటికీ కొంతమంది బాల్యవివాహాలను చేస్తున్నారని, సామాజిక రుగ్మతులను రూపుమాపేందుకు ఉపాధ్యాయులు తమ వంతు పాత్ర పోషించాలన్నారు. బాలికలు ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన బోధనను అందించి ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని, అందుకు మీరంతా కృషి చేయాలని, నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. ఉత్తమ మహిళా ఉపాధ్యాయులుగా ఎంపికైన మీరంత ఇంకా బాధ్యతతో విద్యను అందించాలని అన్నారు.

అనంతరం ఎంపిక చేసిన 13 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను కలెక్టర్ శాలువా, పూలమాలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్పీతోనే బీసీల రాజ్యాధికారం

**మొదటి పేజీ తరువాయి...**



మహిళా విభాగం అధ్యక్షురాలుగా కొన్నె మంజుల గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా నారాయణదాసు కవిత,జిల్లా ఉపాధ్యక్షురాలు వర్రె కవిత యాదవ్,ఎస్టి విభాగం పట్టణ అధ్యక్షులుగా ధరావత్ సేవ్యా నాయక్ లను నియమించారు.

ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల విద్య కోసం పరితపించిన గొప్ప మహిళా నాయకురాలు సావిత్రిబాయి పూలే అని, అంతటి పేరుగాంచిన సావిత్రిబాయి జయంతి రోజున పార్టీలో చేరడం మంచి శుభ పరిణామని చెప్పారు.బడుగు, బలహీన వర్గాలకు విద్య లేదని గ్రహించి జ్యోతిరావు పూలే సహకారంతో అనేక పాఠశాల నిర్మించిన మహిళామణురాలు సావిత్రి అని అన్నారు. మెజారిటీ ప్రజలకు రాజ్యాధికారం వస్తేనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని గ్రహించిన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆది నుండి చెపుతూనే ఉన్నారని చెప్పారు.ఇందుకోసం అనేక కేసులు, నిర్బంధాలు, అవమానాలు ఎదుర్కొని నేడు బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలబడ్డారని స్పష్టం చేశారు. జిల్లాలో నాలుగు నియోజక వర్గాల్లో కమిటీలు భర్తీ చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలను చైతన్యం చేస్తూ బహుజన రాజ్యాధికారం దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు,నాయకులు అన్నేపర్తి రాజేష్,బొల్లె సైదులు, ఏషబోయిన మల్లేష్ యాదవ్ కోల కరుణాకర్,బొమ్మగాని సైదులు, శరత్, మంజుల, కవిత, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ల డ్రైవింగ్ ప్రాణాంతకం

**మొదటి పేజీ తరువాయి...**





అదే ప్రేమ వారి పాలిట శాపంగా మారుతోందని అన్నారు. 18 ఏళ్ల లోపు పిల్లలకు మానసిక పరిపక్వత తక్కువగా ఉంటుందని, అత్యవసర సమయాల్లో వాహనాన్ని నియంత్రించలేక ప్రమాదాలకు గురవుతున్నారని వివరించారు. మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులకు లేదా వాహన యజమానులకు భారీ జరిమానాతో పాటు మూడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని గుర్తుచేశారు. అంతేకాకుండా, ఆ వాహనం యొక్క రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తామని, నిబంధనలు ఉల్లంఘించిన మైనర్లకు 25 ఏళ్లు నిండే వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందే అర్హత ఉండదని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో ఎక్కువ శాతం యువతే ఉండటం విచారకరమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని, హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టును పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాల యాజమాన్యాలు కూడా విద్యార్థులు వాహనాలతో బడికి రాకుండా కఠిన నియమాలు అమలు చేయాలని సూచించారు. రోడ్డు భద్రత అనేది ఒక సామాజిక బాధ్యత అని ఉపాధ్యాయులు తెలియజేశారు. విద్యార్థులు రోడ్డు భద్రత విషయాలపై తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులచే భద్రత నియమాలు పాటిస్తామని ఇన్స్పెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థినీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించండి ప్రమాదాలు నివారించండి

### షాద్ నగర్ రవాణా శాఖ అధికారి వాసు

### షాద్ నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ రవాణా శాఖ అధికారి వాసు అన్నారు. శనివారం రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎంఈఓ మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన రోడ్డు ప్రమాదాల అవగాహన కార్యక్రమంలో అధికారి వాసు విద్యార్థులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను ఏటా



నిర్వహించి ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని చెప్పారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించాలని చెప్పారు. మైనర్లు విద్యార్థులు వాహనాలు తమ తల్లిదండ్రుల వద్ద తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మనోహర్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలి

### డ్యాగల శ్రీనివాస్

**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:** దేశంలో మహిళా విద్యా సాధికారతకు కృషి చేసిన సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని డఫోడిల్స్ హైస్కూల్, బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని నివాళులర్పించారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. 180 ఏళ్ల క్రితమే పూలే దంపతులు వేసిన విద్యా పునాదుల వల్లే నేడు మహిళలు అన్ని రంగాల్లో స్వేచ్ఛగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. అణచివేతకు గురైన వర్గాల్లో ఆత్మస్థైర్యం నింపిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి అని కొనియాడారు. అనంతరం కరస్పాండెంట్ చింతల నరేందర్ మాట్లాడుతూ..





దేశంలో మహిళల కోసం తొలి పాఠశాల ప్రారంభించిన వీరనారి సావిత్రిబాయి అని, మూఢనమ్మకాల నిర్మూలనకు ఆమె చేసిన కృషి ఆదర్శనీయమని చెప్పారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోర్తాల రాంరాజ్, నాయకులు బర్ల యాకయ్య, నూనె రంజిత్, శీరంశెట్టి రాజేందర్, మారపాక రమేష్, గుంటుక రాజ్ కుమార్, ప్రవీణ్, సురేష్, విష్ణు, ఉపాధ్యాయులు రీటా, ఇందుమతి, శశికళ, విజయలక్ష్మి, కిరణ్మయి, అనుష, మౌనిక, జుబేదా బేగం తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన టీఎన్జీవోస్ యూనియన్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** టీఎన్జీవోస్ యూనియన్ ఆఫీస్ ఖమ్మం నందు మహిళా విద్యా ప్రకాశదీప్తి సామాజిక సంస్కరణ యోధురాలు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195 వ జయంతి కార్యక్రమం టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.

ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హాజరైన మహిళా ఉద్యోగులకు శాలువాతో చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు గా మహిళలకు విద్యావకాశాలు కల్పించేందుకు తన జీవితాన్ని అర్పించిన మహోన్నత యోధురాలుగా నిలిచారని మహిళా సాధికారత సమానత్వం విద్యా హక్కు కోసం ఆమె చూపిన దారి నేటికీ సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె ఆలోచనలు



విలువలు స్ఫూర్తిగా తీసుకొని బాలికల విద్యాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వ సాధనలో టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడు ముందుంటుందని సంఘ నాయకత్వంలో కూడా మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.

టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదేన శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు చదువుకోవటమే నేరం అనుకునే రోజులలో భర్త ప్రోత్సాహంతో తను చదువుకొని ఆనాటి ఆడపిల్లలకు చదువు చెప్పి దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయులుగా ఘనతకెక్కిన సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకోవడం ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం మనందరికీ గర్వకారణం. వారి స్ఫూర్తితో మనమందరం ముందుకు వెళ్లాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జెడ్ఎస్ జైపాల్ ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్ జాయింట్ సెక్రెటరీ బుస చంద్రశేఖర్ నగర అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకర చారి రఘునాథపాలెం యూనిట్ కార్యదర్శి శ్రీనివాసరావు టీఎన్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్.విజయ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు మెడికల్ ఫోర్ అధ్యక్షులు సైదులు జాయింట్ సెక్రెటరీ కృష్ణ వీరన్న టీఎన్జీవోస్ నాయకులు ఎం కోమలి పి.మాధురి బుర్రి వెంకటేశ్వర్లు సిహెచ్ నాగమణి బాలాజీ ఎం బాలు కే నరేందర్ రెడ్డి ఎన్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల అరెస్టు అప్రజాస్వామికం

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



**కాజిపేట్,అక్షిత ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని రెండేళ్లు అయినా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఆటో సంఘాల నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆటో డ్రైవర్ అన్న ల జీవితాలు ఆగమైతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆటో డ్రైవర్ల జీవనోపాధి కష్టమైందని తెలిపారు

ఆటో అన్నలకు ఇస్తామన్న 12 వేల నగదు సాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిందని విమర్శించారు. ఆటో నడిపితే ఇల్లు గడవకపోవడంతో వందలాదిమంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీ అమలు మరిచి, వారి డిమాండ్ల సాధన కోసం ఉద్యమిస్తున్న ఆటో డ్రైవర్లను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన, ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ముందస్తు అరెస్ట్ చేసిన వెంటనే ఆటో డ్రైవర్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# అప్రమత్తతతోనే దొంగతనాల కట్టడి

### జిల్లా ఎస్పీ డి.జానకి



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లావాసులు పెద్ద సంఖ్యలో తమ స్వగ్రామాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే సందర్భాలలో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డి.జానకి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలకు క్రింది విస్తృత సూచనలు చేశారు. దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇంటికి తాళం వేసి వెళ్లే ముందు తలుపులు, కిటికీలు బలమైన తాళాలతో సరిగా మూసివేయాలి. ఇంట్లో ఉన్న విలువైన నగలు, నగదు, ముఖ్యమైన పత్రాలను బ్యాంక్ లాకర్‌లో లేదా విశ్వసనీయ వ్యక్తుల వద్ద భద్రపరచాలి. ఇంట్లో ఎవరూ లేరని తెలియకుండా ఉండేందుకు టైమర్ లైట్లు లేదా రాత్రివేళ లైట్లు వెలిగేలా ఏర్పాటు చేయాలి. ఇంటి ముందు పత్రికలు, పార్సెల్స్, పాలు పేరుకుపోకుండా ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. సీసీటీవీ కెమెరాలు, అలారం సిస్టమ్స్ ఏర్పాటు చేయడం ద్వారా భద్రత జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు, నైట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని, ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 / 112 లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కు సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు.

## అంబరాన్నంటిన యెన్నం బర్త్ డే సంబరాలు



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ ప్రాంగణంలో మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో మహిళల ఆర్థిక–సామాజిక అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు స్వయంగా కేక్ కట్ చేసి, మహిళా సాధికారతకు నిరంతరం తోడ్పడుతున్న ఎమ్మెల్యేకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఆయన చేస్తున్న సేవలు తమ జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని వారు పేర్కొన్నారు. ప్రత్యేకంగా మహబూబ్ నగర్ ఫస్ట్ కార్యక్రమం ద్వారా మహిళలకు నైపుణ్యాభివృద్ధి, ఆత్మవిశ్వాసం, ఆర్థిక స్వావలంబన కలిగే దిశగా ఎమ్మెల్యే చూపిస్తున్న దూరదృష్టిని మహిళలు కొనియాడారు. ఆయన నాయకత్వంలో మహబూబ్ నగర్ మరింత ప్రగతి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, ఆయనకు ఆయురారోగ్యాలు, ప్రజాసేవలో మరిన్ని విజయాలు కలగాలని ప్రార్థించారు.

## సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షున్ని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామ సర్పంచ్,ఆత్మకూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా ఎర్ర సోమిరెడ్డి ని ఆలేరు మాజీ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శాలువతో సత్కరించడం జరిగింది,అనంతరం మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి..ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ మా బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకపోయినా మమ్మల్ని నమ్మి ఓటేసి గెలిపించిన గ్రామ అభివృద్ధి కోసం..అహర్నిశలు శ్రమిస్తానని..గ్రామంలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెడతానని,ఇచ్చిన మాట ప్రకారం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని,మా ఊరికి ఉన్న ముఖ్య సమస్య.. ఊరి నుండి నేషనల్ హైవే వరకు బీటి రోడ్డు,ఊరికి వచ్చే ప్రధాన రహదారి వద్ద రెండు ఆర్చీల నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పొగమంచుతో ప్రయాణాలు జాగ్రత్త

### వరంగల్ సిపి



**వరంగల్,అక్షిత బ్యూరో:** వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగటంతో వీలైనంత వాహనదారులు రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగడం కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ప్రజలను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రకటన చేస్తూ. రాత్రి, తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదాచారులను గుర్తించడం, వీక్షించే సామర్థ్యం తక్కువుగా వుంటుంది. ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నందున, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలను మానుకోగలరని వరంగల్ సీపీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

అలాగే పొగమంచు ఎక్కువగా ఉండే సమయంలో వాహనాలు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సీపీ సూచిస్తూ. వాహనాలను వేగంగా నడపొద్దని, వాహనదారులు శ్రద్ధతో, నిదానంగా ప్రయాణించాలి. తక్కువ వీక్షించే సామర్థ్యం కారణంగా ఇతర వాహనాలు, పాదచారులు, మలుపులు, రోడ్డు విభాగాలు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లను వాడాలని సూచించారు.

అత్యవసర సమయాల్లో ప్రయాణం తప్పనిసరి అయితే వాహనాల స్థితిని ముందుగానే తనిఖీ చేసుకోవంతో పాటు ముఖ్యంగా బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ఆకస్మికంగా ఓవర్‌టేక్ చేయడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడవద్దని. పోలీసుల సూచనలతో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనదారులు వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవడమే వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రధాన లక్ష్యమని సీపీ వెల్లడించారు.

## చలో ఖమ్మం సిపిఐ నాయకుడు శ్రీను నాయక్

### బహిరంగ సభ విజయ వంతం కోసం జీపు యాత్రను నిర్వహించిన సిపిఐ షాద్నగర్ నియోజకవర్గ పార్టీ




**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో ఆవిర్భవించింది.. 2025 డిసెంబర్ 26 నాటికి భారత గడ్డపై సిపిఐ పార్టీకి వందేళ్లు అవుతున్నది ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా శతాబ్ది వార్షికోత్సవాలు జరుగుతున్నాయనీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శీను నాయక్ వివరించారు. అందులో భాగంగా జనవరి 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు ఇంటికో మనిషి ఊరుకో బండి ఖమ్మం రండి అనే కార్యక్రమాన్ని సిపిఐ చేపట్టిందనీ తెలిపారు. శనివారం కొత్తూరు మండలం ఇనుమల్ నర్వ గ్రామంలో జీపు యాత్ర కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు బుద్ధుల జంగయ్య ప్రారంభించారు .షాద్నగర్ లో శ్రీను మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ భారతదేశంలో అనేక ఉద్యమాలకు ఊపిరి పోసిన పార్టీగా చరిత్ర సృష్టించిన ఎర్రజెండా నాటి రాజరిక వ్యవస్థలకు వ్యతిరేకంగా భూస్వాముల ఆగడాలు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నిలబడిన ఎర్రజెండా ప్రజలకు అండగా పోరాడిన పార్టీగా ఘనమైన చరిత్ర గలిగిన సిపిఐ పార్టీని ప్రజలు వందేళ్లుగా భారత నేలపై తెలుగు రాష్ట్రాల నేలపై కాపాడిన ప్రజలకు సిపిఐ కార్యకర్తలకు శ్రేణులకు ఆయన విప్లవ అభినందనలు తెలియజేశారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి బాటలు వేసిన పార్టీ సిపిఐ పార్టీ ఆ పోరాటంలో లక్షలాది ఎకరాలను పేదలకు పంచి వేల గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టులది ఆ సాయిధ పోరాట ఉద్యమంలో వేలాదిమంది కమ్యూనిస్టులు అమరులై ప్రాణ త్యాగం చేశారని ఆయన కొనియాడారు. జనవరి 18న జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఐ ఫరూక్నగర్ మండల కార్యదర్శి లింగం నాయక్ ఏఐ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్ సీపీఐ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### స్త్రీల అభ్యున్నతి కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే : సర్పంచ్ దున్న శ్రీనివాస్.



**నడిగూడెం, అక్షిత న్యూస్:** ప్రత్యేక పాఠశాలలు స్థాపించి బాలికల విద్య బాలికల సాధికారత కోసం పనిచేసిన మహా గొప్ప మహిళా నేత సావిత్రిబాయి పూలే అని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పూణేలో 1848 లోనే బాలికల విద్య కొరకు పాఠశాల స్థాపించి, అనతి కాలంలోనే 50 పాఠశాలలను విస్తరింప చేసి బాలికలకు విద్యను అందించి,వారిని ప్రోత్సహించారని తెలిపారు. కులమత భేదాలకు అతీతంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీల అభివృద్ధి జరుగుతుందని స్త్రీల అభ్యున్నతి కోసం పోరాడిన తొలి తరం మహిళా నాయకురాలని ఆమే చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు దున్నా లింగయ్య,దున్నా మనిషా, నాగవరపు సరస్వతి రాము, గుండు మహీంద్ర ప్రసాద్, కాసాని గోపినాథ్,షేక్ నాజియా రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్,వేపూరి సుదీర్,బాణాల కవిత నాగరాజ్,చిల్లంచర్ల సత్యనారాయణ,గుండు చిన్న శ్రీను,గుండు విజయరామారావు,కత్తి విజయ్,కాసాని శివ కృష్ణ, దున్నా రాజు, పాతకోట్ల రాము,మౌలాన, బీరవల్లి తరుణ్ రెడ్డి,మామిడి రామ కృష్ణ,బెల్లంకొండ సాయి, నారాయణరెడ్డి,టీడీపీ నాయకులు పల్లపు నాగేశ్వరరావు,దేవరంగుల వీరన్న వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# బిఎల్ఓల తీరుపై మండిపడ్డ సబ్ కలెక్టర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై జరుగుతున్న సమావేశానికి బూత్ లెవెల్ ఆఫీసర్లు (బిఎల్ఓలు) రాక పోవడం పట్ల మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం స్థానిక సబ్ కలెక్టరేటు కాన్ఫరెన్స్ ఓపెన్ హాలులో జరిగిన మిర్యాలగూడ, పట్టణం, మండలం బూతు స్థాయి అధికారుల (బిఎల్ఓల) రెండో రోజు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా పేపర్ వర్క్ పూర్తి చేయనిది అవగాహన రాదని హాజరు కావాలని సంబంధిత అధికారులు పిలిపించాలని కోరారు. పేపర్ వర్క్ తర్వాత ఇంటింటికి తిరిగి జాబితాలో ఉన్న లేని వారిని గుర్తించి చేర్పులు మార్పులు చేయాలని ఆయన కోరారు. మిర్యాలగూడ మండలం, పట్టణ పరిధిలో 60 శాతం ఉందని ఆయన అన్నారు. అన్ని మండలాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలిపారు. మిర్యాలగూడ మిర్యాలగూడ పట్టణం, మండలం లో మ్యాపింగ్ వేగవంతం చేయాలని ఆయన కోరారు. బిఎల్ఓలు అయిన అంగన్వాడీ టీచర్లు బాధ్యతగా పని చేయాలని





మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత అన్నారు. సమావేశంలో కార్యాలయ పరిపాలన అధికారి, ఇంచార్జీ తహసీల్దార్ శ్రీనివాస్ శర్మ, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, గణాంక అధికారి రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే చిత్రపటాలను అందజేసిన డిఎస్ ఫౌండేషన్

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని డిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామచంద్రపురం పరిధిలోని పలు పాఠశాలలకు సావిత్రిబాయి పూలే చిత్రపటాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి డిఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు,చైర్మన్ శ్రీ దశరథ్ హాజరై పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు చిత్రపటాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే



మహిళల విద్య కోసం చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఆమె ఆశయాలు,ఆలోచనలు విద్యార్థుల్లో నాటాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సావిత్రిబాయి పూలే చూపిన మార్గంలో నడిచినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బల్ల దశరథ్, శేఖర్,భరత్ కుమార్, మహిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**కోదాడ అక్షిత ప్రతినిధి** కె .ఆర్ .ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త , రచయిత్రి , శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను కళాశాలలో జరుపుకోవడం జరిగింది. ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రాం అధికారి, తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో... కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రణబోతు పిచ్చిరెడ్డి పాల్గొని ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళు లర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ... భారతదేశంలో అలుముకున్న చీకట్లను తొలగించడానికి విద్య అనే జ్యోతిని వెలిగించిన సంస్కర్త అనీ, మహిళల కోసం ప్రత్యేక పాఠశాలలను దేశంలోనే ప్రథమంగా స్థాపించి, స్త్రీలలో ధైర్యాన్ని నింపి వారి చేతులతో పుస్తకాన్ని పట్టించి విద్యనే ఆయుధంగా మార్చిన మహనీయురాలు ఆమె అని ఆమె చేసిన పోరాటాన్ని మనము స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. భారతదేశంలో స్త్రీల విముక్తికి కలంతో ప్రశ్నించిన తొలి కవయిత్రి ఆమె. సమాజం స్త్రీని మౌనంగా ఉండమని ఆదేశించిన



కాలంలో వారిలో ప్రశ్నించే తత్వాన్ని నింపి కుల వ్యవస్థను బ్రాహ్మణీయ ఆచారాలను స్త్రీలపై జరుగుతున్న అణచివేతను నిస్సంకోచంగా ప్రశ్నించేలా తీర్చిదిద్దింది అన్నారు. దేశంలోనే మొట్టమొదటి కమ్యూనిస్టు రచయిత్రిగా మహిళలలో ఉత్సాహాన్ని నింపి అనేకమందికి ధైర్యాన్ని నింపి . దేశంలో భయంకరమైన ప్లేగు వ్యాధి సంభవించినప్పుడు రోగుల దగ్గరకు వెళ్లి వారికి సేవలు చేస్తూ వారిలో ధైర్యాన్ని నింపింది అన్నారు . ఈ సమాజంలో విద్యే విముక్తికి మార్గమని, తన కలం తో సమాజాన్ని ప్రశ్నించి అందరికీ ఆదర్శమూర్తి అయింది. తదనంతరం కళాశాలలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని విద్యార్థులు ఘనంగా సిబ్బంది సమక్షంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జి. యాదగిరి,వి. బలబీమ రావు, ఆర్.రమేష్,పి. రాజేష్, బి.రమేష్ బాబు, జి.వెంకన్న, కె.రామరాజు, జి.రవి కిరణ్, కె.సతీష్, జి. నాగరాజు, పి.తిరుమల, ఎస్. గోపి కృష్ణ, ఈ.నరసింహారెడ్డి, ఎస్.కె.ముస్తఫా, జె.తిరుపతయ్య, ఎస్.కె.ఆరీఫ్, కె. శాంతయ్య, ఎన్. జ్యోతిలక్ష్మి, ఆర్. చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర చారి, డి. మమత, డి.ఎస్. రావు, విద్యార్థులు మొదలగువారు పాల్గొన్నారు.

# జాతీయ సేవా పథక ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**నడిగూడెం, అక్షిత న్యూస్:** స్థానిక కొల్లు లక్ష్మీనరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలతో నివాళులు అర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ. అణగారిన వర్గాల అభ్యున్నతికై ముఖ్యంగా కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత సావిత్రిబాయి పూలే అని, 1897లో ప్లేగు బాధితులకు సేవ చేస్తూ తాను వ్యాధి బారిన పడి మరణించారని ఆ త్యాగమయి జ్ఞాపకార్థం పూణే యూనివర్సిటీ పేరును సావిత్రిబాయి పూలే విశ్వవిద్యాలయంగా మార్చారని, దేశంలో బాలికల కోసం తొలి పాఠశాలను పెట్టిన సావిత్రిబాయి సేవలకు గుర్తింపుగా ఆమె జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించు కుంటున్నామని అన్నారు. అదేవిధంగా కళాశాలలో పనిచేస్తున్న మహిళా అధ్యాపకుల సేవలను కొనియాడుతూ వారిని సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ షేక్ జాన్ పాషా ,కర్నాటి శ్రీధర్ మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. మహిళ అధ్యాపకులు.. రజిత, తేజశ్రీ,సుజాత,హేమలత, శైలజ,మణి, నాగరాణి,పాల్గొన్నారు.

# ఖమ్మం 1 టౌన్ కేంద్రంగా బీజేపీ కార్యాలయం ప్రారంభోత్సవం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం వన్ టౌన్ ఏరియా ముస్తఫా నగర్ గుర్రాల బొమ్మ సెంటర్ నందు 1 వ పట్టణ అధ్యక్షులు గడిల నరేష్ వారి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ ఒకటవ పట్టణ కార్యాలయం ఈరోజు ప్రారంభించుకోవడం జరిగింది. రాబోవు మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్ దృష్ట్యా ఖమ్మం అసెంబ్లీ నందు భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసే దిశగా బూతు స్థాయి లెవెల్ నుండి కార్యక్రమములు చేపట్టే ముఖ్య ఉద్దేశంతోనే వన్ టౌన్ మండల కేంద్రంలో ఈరోజు బీజేపీ వన్ టౌన్ కార్యాలయం ను జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు బిజెపి తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు నల్గొండ జిల్లా ఇన్చార్జి సన్నే ఉదయ్ ప్రతాప్ 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ ప్రముఖ వైద్యులు డాక్టర్ శీలం పాపారావు గోంగూర వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లొ జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వర్లు నల్లగట్టు ప్రవీణ్ వీరవెల్లి రాజేష్ గుప్తా రజిని రెడ్డి సుదర్శన్ మిశ్రా కందుల శ్రీకృష్ణ నక్క రవి బండ్ల రిగాన్ తుమ్మ శివ వక్కలంక సుబ్రహ్మణ్యం మందడపు సుబ్బారావు పొట్టిమూతి జనార్ధన్ మందడపు ప్రభాకర్ రెడ్డి మేకల నాగేందర్ శేషాద్రి శిరోమణి కొల్లిపాక శ్రీదేవి దొడ్డ అరుణ మండల నాయకులు పాలేపు రాము పొట్టిమూతి వాణి బొడ్ల శ్రీనివాస్ నాగవెల్లి రామచంద్రం కడదుల ప్రభాకర్ తుమ్మ ఇందు బాలి బిందు దార్ల మల్లీశ్వరి వాకదాని రామకృష్ణ గుత్తా వంశీ జిల్లా 2,3, అర్బన్ మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యని అందించాలి

**పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణలో ఖమ్మం అర్బన్ మండల విద్యాధికారి శైలజ లక్ష్మి**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరం రోటరీ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2026 సంవత్సర ఖమ్మం అర్బన్ మండల పి ఆర్ టి యు క్యాలెండర్ ని అర్బన్ మండల విద్యాధికారి శైలజ లక్ష్మీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యని అందించాలని ఈసీఆర్ ప్రోగ్రాం ని విజయవంతం చేయాలని విద్యార్థుల హాజరు మెరుగుపరిచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ మాట్లాడుతూ మండల విద్యా వ్యవస్థ నిర్వహణలో తాము తప్పక సహకరిస్తామని అదేవిధంగా త్వరలో డి ఏ పి ఆర్ సి హెల్త్ కార్డ్స్ ఓల్డ్ పెన్షన్ స్కీం ఇప్పించుటలో పిఆర్టియు సంఘం కృషి చేస్తుందని తెలిపారు. మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికిరణ్ దర్గయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఉపాధ్యాయులు పొందుతున్న సౌకర్యాలన్నీ పీఆర్టీ యు సంఘం వల్లనే వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీలత పిఆర్టియు జిల్లా నాయకులు సహదేవ్ రాములు రామకృష్ణ రంగారావు నవీన్ జగన్నాథం రమేష్ శ్రీనివాసరావు కస్తూరి ఉమాలత కళ్యాణి లత మాధురి శ్రీదేవి జ్యోతి అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## చీకట్లను చీల్చిన జ్ఞాన కిరణం సావిత్రీబాయి పూలే

**నివాళులు అర్పించిన సాంస్కృతిక సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం**



**కొమురవెల్లి అక్షిత న్యూస్:** కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామంలో మాత సావిత్రిబాయి పూలే 195 జయంతి వేడుకలు జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షతన పబ్బోజు రాజమౌళి వహించగా ముఖ్య అతిథిగా సాంస్కృతిక సారథి కవి గాయకులు పిన్నింటి రత్నం హాజరై మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసి, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. కుల వివక్షతకు, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీర మహిళ,స్త్రీ ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలకు పరిష్కారం చదువు ఒకటే ఆయుధమని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి సావిత్రి భాయ్ పులే,ఇల్లునే పాఠశాలగా మార్చి మహిళలందరికీ విద్యాబోధన చేశారు.కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా,శూద్రుల, అస్పృశ్యుల,మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగ విశ్వసించారు. భారత దేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లిని కొనియాడారు.ఆమె ఆశయ సాధనకు మనమంతా ముందు నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కూలీల పొట్ట కొట్టేందుకే ఉపాధి కొత్త బిల్లు




**బిల్లు రద్దుకై ఈనెల 10 నుండి జీపు జాతా....**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :** వ్యవసాయ కార్మిక సంఘాల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా యూపీఏ ప్రభుత్వం తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చి వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అవిజిక మిషన్(గ్రామీణ)బిల్లు 2025 బిల్లు తెచ్చిన బిజెపి ప్రభుత్వం కూలీల నోటికాడి బువ్వను గుంజుకుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్ లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పని కల్పించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పు కోవడానికి కొత్త బిల్లును తెచ్చారని ఆరోపించారు.వంద రోజుల నుండి 125 రోజులకు పని దినాలు పెంచుతున్నామని చెప్పి కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులను ఇవ్వాలని ప్రతిపాదించడం కేంద్రం తన బాధ్యతల నుండి తప్పు కోవడమేనని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మాట వినలేదని పశ్చిమ బెంగాల్లో ఉపాధి హామీ పనిని పెట్టకుండా ఎత్తి వేశారని గుర్తు చేశారు.డిజిటలైజేషన్ , కేవైసీ అప్డేట్,ఆధార్ కార్డు బ్యాంకు ఎకౌంటు ఉపాధి జాబ్ కార్డు లింక్ పేరుతో బిజెపి యేతర రాష్ట్రాలలో లక్షలాది మంది జాబు కార్డులను తొలగించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.మెటీరియల్ కాంపోనెంట్ పేరుతో 22 శాతంగా ఉన్న నిధులను 49 శాతానికి పెంచి కాంట్రాక్టర్లకు పనులను అప్పగించి చట్టం నిబంధనకు తూట్లు పొడిచిందన్నారు.అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ చట్ట స్ఫూర్తికే విఘాతం కలిగించే చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు.ఉపాధి హామీ చట్ట రక్షణకై వ్యవసాయ కార్మిక సంఘాలతో కలిసి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జనవరి 5 నుండి 10 వరకు స్థానిక ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు ఇస్తామన్నారు. జనవరి 10 నుండి రాష్ట్ర వ్యాప్తంగా జీపు జాతాలు, ప్రధానమంత్రి,రాష్ట్రపతికి లేఖలు,రౌండ్ టేబుల్ సమావేశాలు,సెమినార్లు, గ్రామాలలో సభలు, సమావేశాలు విస్తృతంగా నిర్వహిస్తామన్నారు.అనంతరం ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు,జిల్లా ఆఫీస్ బేరర్స్ పులుసు సత్యం సోమపంగ జానయ్య,హుస్సేన్,జంపాల స్వరాజ్యం,వెంకటేశ్వర్లు,జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణా రెడ్డి,లక్ష్మయ్య,పారిజాత,వెంకట ముత్యం,వీరయ్య,రాందాస్,వెంకన్న,బాబు,నరసమ్మ, అనిత,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ పౌరుడి బాధ్యతతో పల్లె బాగు...!

**ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్లు**

**పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాల్సిన సమయమిది..**

**వలిగొండ/అక్షిత న్యూస్:** గ్రామానికి సర్పంచ్ ప్రథమ పౌరుడు రాజ్యాంగంలోని 73వ సవరణ ద్వారా పంచాయతీలకు ప్రత్యేక అధికారాలు, విధులు, హక్కులు కల్పించబడ్డాయి. సర్పంచులు తమ బాధ్యతలను గుర్తించి ఐదేళ్ల పాటు చిత్తశుద్ధితో పనిచేస్తే గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చు. కేవలం అధికారం కోసం కాకుండా, గ్రామాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి.పంచాయతీలకు పన్నులు వసూలు చేసే ఏం అధికారం రాజ్యాంగం కల్పించింది. స్థానిక సంస్థలకు ఇవే ప్రధాన ఆదాయ వనరులు. వీటిని సక్రమంగా సేకరించినప్పుడే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుంది. గ్రామానికి ఎన్నికైన సర్పంచ్ లు తమ పాలకవర్గం సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాల్సి ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తో కలిసి పనిచేస్తూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంటుంది.



**గ్రామానికి ఆదాయ మార్గాలివే..**

గ్రామ పంచాయతీలకు ప్రధాన ఆదాయ వనరు ఆస్తి పన్ను. ఈ పన్నులకు పక్కాగా సేకరిస్తే గ్రామాభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఆర్థికసంవత్సరానికొకసారి ఇంటి పన్ను, ప్రతినెలా వసూలు చేసే కుళాయి బిల్లులు, విద్యుత్ స్తంభాలు, ముఖద్వారాలు, కూడళ్లలో ఏర్పాటు చేసే ప్రకటనల ద్వారా ఆదాయం సమకూరుతుంది. అలాగే గ్రామ పరిధిలోని ఇతర వ్యాపార సంస్థల నుంచి ఫీజులు, సంతల వేలం. అక్కడ జరిగే క్రయ విక్రయాల ద్వారా వచ్చే ఫీజులు కూడా వస్తుంటాయి.

**నిర్మాణ అనుమతులు..**

ముఖ్యంగా గ్రామాల్లో నిర్మించుకునే భవనాలకు సంబంధించి కూడా ఫీజుల ద్వారా పంచాయతీలకు ఆదాయం వస్తుంది. అక్రమ నిర్మాణాలపై విధించే జరిమానాలు సైతం వస్తుంటాయి. ఇక కేబుల్ టీవీ ఫీజులు, చేపల చెరువుల వేలం, కంపోస్టు ఎరువులతయారీ, అమ్మకం, ఇసుక క్వారీల ద్వారా కూడా. ఆదాయం సమకూరుతుంది.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# నెక్కొండలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



### అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే కృషి
### ఉప సర్పంచ్, వార్డు సభ్యురాలికి సన్మానం

**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను శనివారం నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో ఘనంగా నిర్వహించారు. దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ (టీఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు మాట్లాడారు. అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం, మహిళల హక్కుల కోసం సావిత్రిబాయి పూలే అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. 1831లో జన్మించిన ఆమె, నాటి సామాజిక వివక్షను అధిగమించి మహిళా సాధికారతకు బాటలు వేశారని పేర్కొన్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే ఆమె కృషియే కారణమన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, 4వ వార్డు సభ్యురాలు కందిక ఉమా వెంకన్నను దళిత సంఘాల నేతలు సన్మానించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు గుండెబోయిన రజిత, మాతాంగి కిషోర్ వారికి పెన్నులను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత కవి మందుల పరమాత్మ, జన్ను రవి, కందిక అశోక్, మెరుగు శ్రీకాంత్, కొమ్ము కార్తీక్, సీసీలు రాంపల్లి రవీందర్, వల్లందాసు మంజుల, అకౌంటెంట్ మూసిని శ్వేత, వీఓఏ జంపాల విజయ్ సాగర్, కొమ్ము రాజు, ఈదునూరి విజేందర్, మనుబోతుల మల్లన్న, కందిక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి హామీ పథకం రద్దుకు
# కేంద్రం,బిజెపి పార్టీకుట్ర: దండు




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** కమ్యూనిస్టు పార్టీల సహకారంతో యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కూలీల పొట్ట కొట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ మరియు బిజెపి పార్టీ కుట్రలు చేస్తున్నారని అట్టి కుట్రలు అడ్డుకుంటామని ఉపాధి కూలీలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ హెచ్చరించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వ్యవసాయ కూలీలకు పని గ్యారంటీ పథకంగా ఆనాటి యుపిఏ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న కమ్యూనిస్టు పార్టీలు పోరాడి కూలీలకు చట్టం తీసుకొస్తే అట్టి చట్టానికి తూట్లు పొడిచి పని గ్యారంటీ పథకాన్ని తీసినేసి కూలీల ను ఉపాధి హామీ పనికి దూరం చేసే కుట్రలు చేస్తున్నారని అన్నారు.గతంలో పని అడిగిన 15 రోజుల్లో పని ఇవ్వాలని చట్టం ఉంది అదేవిధంగా గ్యారంటీగా వంద రోజులు కల్పించాలి అనే చట్టం ఉంది ఇట్టి చట్టానికి తూట్లు పొడిచి నేటి బిజెపి ప్రభుత్వం 125రోజులు పనులు కల్పిస్తామని అది ప్రభుత్వం ఇష్టానుసారం సాగుతుందని 60 వ రోజు హాలిడే గా ప్రకటించి ఉపాధి కూలీలను పనులకు దూరం చేసే కుట్రలకు తెరలేపుతుందని గతంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా పది శాతం ఉండగా కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇచ్చి ఈ పథకం కొనసాగించాలని చట్టం చేసిందని అటువంటి చట్టాన్ని నేడు 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని చట్టంలో మార్పులు చేశారని ఇప్పటికే ఉపాధి హామీ కూలీలకు పనులు చేసి నెలలు గడుస్తున్నా కూలి డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రాల నిధులు మొత్తం కేంద్రం కాజేసి రాష్ట్రంపై భారం మోపి ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కూలీలు పనులు చేస్తూ పనులు లేని కాలంలో కూలీలకు ప్రభుత్వం పనులు కల్పించి కూలీలకు తిండి పెట్టే ఈ పథకాన్ని నిర్వీర్యం చేసి మహాత్మా గాంధీ పేరుతో ఉన్న చట్టాన్ని పేర్లు మార్చి వికాసి భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజానిక మిషన్ గ్రామీణ్ క్లుప్తంగా జి రామ్ జి పేరుతో పూర్తిగా ఉపాధి హామీ పథకం లేకుండా చేయడం కోసం కుట్రసాగిస్తుందని ఈ కుట్రలు తిప్పికొడుతూ సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కానున్నట్లు దండు ఆదినారాయణ తెలిపారు ఈ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవడానికి ఉపాధి హామీ కూలీలు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**వలిగొండ /అక్షిత న్యూస్:** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ సంఘం ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యా ఉద్యమానికి పునాదులు వేసిన మహోనీయురాలని, సామాజిక సంస్కర్త, ప్రథమమహిళా ఉపాధ్యాయురాలని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై యుగెంధర్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి,పట్టణ అధ్యక్షుడు నానచర్ల రమేష్, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, ప్రజా ఫ్రంట్ మండల కన్వీనర్ రాపోలు పవన్ కుమార్, దేగల అంజయ్య, సలిగంజి బిక్షపతి, పోలేపాక యాదయ్య, పిట్టల అంజయ్య, గొలుసుల మల్లేష్, శీలం స్వామి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డ్ సభ్యురాలిని సన్మానించిన పద్మశాలి సంఘ సభ్యులు



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మండల కేంద్రానికి చెందిన నోముల రజిత యాదగిరి గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులుగా 14 వ వార్డు ఎన్నికైన సందర్భంగా వారిని మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులుగా ఎన్నికైన నోముల రజిత యాదగిరి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. పద్మశాలీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని కోరారు. జియో ట్యాగ్ లేని చేనేత కార్మికులకు వెంటనే జియో ట్యాగులు వేయాలని,చేనేత కార్మికుల కుటుంబంలో భార్యకి భర్తకి ఇద్దరికి పింఛన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రచ్చ లెనిన్, మాజీ అధ్యక్షులు యాదగిరి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు ఎలగందుల మహేష్,మండల ఉపాధ్యక్షులు గర్దాస్ లింగయ్య,మండల కార్యవర్గ సభ్యులు,పద్మశాలి సంఘం సభ్యులు,చేనేత నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఖమ్మం నగరంలో రైల్వే ఓవర్ బ్రిడ్జిపై ప్రయాణికుల అవస్థలు

### చర్చి కాంపౌండ్ రైల్వే ఓవర్ బ్రిడ్జిపై ప్రమాద గంటికలు



**ఖమ్మం /అక్షిత బ్యూరో:** ఖమ్మం నగరం చర్చి కాంపౌండ్ నుండి ప్రకాష్ నగర్ వైపు వెళ్ళు రైల్వే ఓవర్ బ్రిడ్జి పై జాయింట్ల మధ్యలో రబ్బర్లు ఊడి పోవటంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బ్రిడ్జి జాయింట్ మధ్యలో రబ్బర్లు ఊడిపోయి ద్విచక్ర వాహనదారులు బ్రిడ్జిపై జారీ పడిపోతున్నారు. కార్లు బైకులు బ్రిడ్జిపై నడపాలంటే వాహనదారులు వాహనదారులుభయపడిపోతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి బ్రిడ్జిపై జాయింట్ రబ్బర్లను ఏర్పాటు చేయాలని ఖమ్మం నగర ప్రజలు కోరుతున్నారు.

# అక్షరాన్ని ఆయుధంగా మలిచిన దీశాలి సావిత్రిబాయి పూలే

**భారతదేశ తొలి మహిళా సంఘ సంస్కరిణి సావిత్రిబాయిపూలే స్ఫూర్తితో మహిళా హక్కులకై పోరాడుదాం...**

**ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి**



యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ః ఐద్వా భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా మండలంలోని చీమల కొండూరు గ్రామంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించిన అనంతరం నాగమణి మాట్లాడుతు పురుషాధిక్యత ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా సావిత్రిబాయి కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసునని ఆవేదన వెలిబుచ్చారు. కానీ సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి, స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకురాలు సావిత్రిబాయి పూలేనని అన్నారు. ఆనాడు కులానికి వ్యతిరేకంగా పితృస్వామ్య వ్యవస్థపై తమ కలంతో యుద్ధం నడిపిన కవయిత్రి అన్నారు. తన యుక్తవయసులోనే శూద్రులకు, దళితులకు పాఠశాలలు నడిపిన గొప్ప మానవతావాది సావిత్రిబాయి పూలే అన్నారు. స్త్రీ పురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసించడం సహజమైన హక్కుని అందుకు అందరూ చదువుకోవాలని, అందరూ సమానంగా బ్రతకాలని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలేనని అన్నారు. నాటి, నేటి సమాజంలో సావిత్రిబాయి పూలే స్ఫూర్తి చాలా గొప్పదని . నేడు దేశంలో మహిళల పైన రోజురోజుకు అనేక రకాలైన దాడులు, దౌర్జన్యాలు, హత్యలు అత్యాచారాలు కొనసాగుతున్నాయని ఈ దాడులకు వ్యతిరేకంగా నాటి నేటి స్ఫూర్తిదాత సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు సంఘటితంగా ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని నాగమణి పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మంగ శ్రీవాణి, ఐద్వా మండల కమిటీ సభ్యురాలు పల్లెర్ల పద్మ, గ్రామ నాయకురాలు రాగుల ఎల్లమ్మ, గౌరమ్మ, లక్ష్మి, జిలకపల్లి సత్తమ్మ, అంగడి పోచమ్మ, బుగ్గ మమత, నారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలి

**దీర్ఘకాలంలో లాభదాయక పంటగా ఆయిల్ ఫామ్**




వలిగొండ/అక్షిత న్యూస్: వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ ప్రశాంత్ మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ పంట రైతులకు దీర్ఘకాలికంగా మంచి ఆదాయం అందించే పంటగా మారుతుందని తెలిపారు. సాగు ఖర్చులు తక్కువగా ఉండటంతో పాటు స్థిరమైన మార్కెట్ ఉండటమే ఆయిల్ ఫామ్ ప్రత్యేకత అని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

పంట సాగు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ, దిగుబడి ద్వారా లభించే లాభాలపై రైతులకు వివరిం చారు. సరైన పద్ధతులు పాటిస్తే ఆశించిన దిగుబడులు సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ పావని, గ్రామ సర్పంచ్ పల్లెర్ల అనూష, ఉప సర్పంచ్ వడ్డేమాన్ దేవేందర్, పంచాయతీ కార్యదర్శి సైదులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర జ్యోతి వెలిగించిన సావిత్రిబాయి పూలే...

**ఆడబిడ్డలకు అక్షరాన్ని పరిచయం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే**

**ఆమె జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన ప్రజాప్రభుత్వం**

**కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్**

**చిట్కుల్‌లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి**




పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి: మహిళల సమానత్వం కోసం వారి అభ్యున్నతి కోసం ఉద్యమం చేసిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఆయన నివాసంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే మహిళలకు విద్యను సులభతరం చేసేందుకు విశేషంగా కృషి చేశారని కొనియాడారు.విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు.ఆమె సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆమె జయంతి అయిన జనవరి 3వ తేదీని ప్రతి ఏట మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరికీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలిపారు.

## రసాయన శాస్త్రంలో శ్రీధర్ రెడ్డికి పీహెచ్.డీ



పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి శ్రీధర్ రెడ్డి తుమ్మల డాక్టరేట్ కు అర్హత సాధించారు.'శక్తివంతమైన క్యాన్సర్ నిరోధక కారకాలుగా పనిచేసే ట్రయాజోల్స్,టెట్రాజోల్స్, పైరజోల్స్ తో సహా అజోల్ హైబ్రిడ్ ల కోసం ఒక కొత్త సంశ్లేషణ పద్ధతి'పై ఆయన అధ్యయనం చేసి,సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివకుమార్ కొప్పుల శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ శ్రీధర్ రెడ్డి పరిశోధన నూతన అజోల్ ఆధారిత హైబ్రిడ్ అణువుల సంశ్లేషణ,సంభావ్య క్యాన్సర్ నిరోధక ఏజెంట్లుగా వాటి మూల్యాంకనంపై దృష్టి పెట్టినట్టు వెల్లడించారు.బహుళ మానవ క్యాన్సర్ కణ తంతువులలో ప్రామాణిక రిఫరెన్స్ ఔషధాలతో పోలిస్తే అనేక సంశ్లేషణ సమ్మేళనాలు అత్యుత్తమ ఇన్ విట్రో యాంటీ క్యాన్సర్ కార్యాచరణను ప్రదర్శించినట్టు తెలిపారు.మాలిక్యులర్ డాకింగ్, ఇన్ సిలికో (ఎడిఎంఈటి) అధ్యయనాలు వాటి బలమైన బైండింగ్ అనుబంధం,ఔషధ పోలిక,చికిత్సా సామర్థ్యాన్ని మరింత నిర్ధారించినట్టు వివరించారు.డాక్టర్ శ్రీధర్ రెడ్డి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా,రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం,పలు విభాగాల అధిపతులు,అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## త్యాగాలకు చిరునామా భారత కమ్యూనిస్టు పార్టీ

**100 వసంతాలబహిరంగ సభను జయప్రదం చేయండి...**

**జిల్లా సహాయ కార్యదర్శి జమ్ములు జితేందర్ రెడ్డి**



సత్తుపల్లి, అక్షిత న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలకు త్యాగాలకు చిరునామా అని అనేకమంది అమరవీరుల రక్తంతో పార్టీ నిర్మించబడిందని సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. సిపిఐ ప్రచార జాత సత్తుపల్లిలో ప్రారంభమై వేంసూరులో జిల్లా కౌన్సిల్ సభ్యులు రంజాన్ బి నాయకత్వంలో ఘనమైన స్వాగతం పలకడం జరిగింది. అనంతరం మర్లపాడులో జరిగిన బహిరంగ సభలో జమ్మల జితేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ దేశంలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని 100 సంవత్సరాలు కలిగిన పార్టీ దేశంలో ఏకైక కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని తెలంగాణ సాయుధ పోరాటం బెంగాల్ తెపాక పోరాటం కేరళలో పునర్ పాయల్ పోరాటం దేశవ్యాప్తంగా లక్షలాది ఎకరాల భూములు పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని ఆ త్యాగాల వెలుగులు వందేళ్లు పూర్తి చేసుకోవడం జరిగిందని శతవసంతాల కమ్యూనిస్టు పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశంలో మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఉపాధి హామీ పథకం రద్దు చేయాలని ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు .జనవరి 18 వ తేదీ జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు సిహెచ్ సీతామహాలక్ష్మి దండు ఆదినారాయణ ఎస్ కే రంజాన్ బి నిమ్మటూరు రామకృష్ణ తడికమళ్ళ యోబు రామలక్ష్మి ఎస్.కె లాల్ మహమ్మద్ పిల్లి భాస్కర్ అంజమ్మ శ్రీను చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.